ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్

నెల్లూరు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడమ 14 రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పును ఇవ్వడం చూస్తూంటే జగన్ ప్రజాస్వామ్యాన్ని సైతం ఖూనీ చేస్తున్నాడని ఇట్టే అర్థం చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సోమవారం నాడు పోలీసుల కళ్ళు కప్పి టీడీపీ కార్యాలయానికి చేరుకుని రిలేనిరాహారదీక్షలో పాల్గొనడంతో ఆయన అడుగు బయటపెడితే వెనువెంటనే అరెస్టు చేసి స్టేషన్‌కి తరలించేందుకు పోలీసులు ఆయన నివాసం వద్ద ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి ఇంటిలోనే ఆయన అనుచరులతో సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021లో స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరును కూడా నమోదు చేయకుండా అరెస్టు చేయడం దారుణమన్నారు. కొంతమంది అవినీతిపరులైన పోలీసు అధికారులవల్లే ఈరోజు చంద్రబాబు అరెస్టుకు కారణమైందని మండిపడ్డారు. ఏదిఏమైనా మానేత చంద్రబాబుని విడుదల చేయకపోతే రాష్ట్ర రక్తపాతం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ నిరసనలో అంచూరు శ్రీనివాసులునాయడు, ఆకుల హనుమంతురావు, పసుపులేటి మల్లిఖార్జున్, తానే మస్తాన్, శుభన్బాషా, సుదా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ వద్ద ధర్నా చేస్తున్న సాబిర్ పట్టాభి గంగాధర్ శివాచారి అరెస్టు

తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర బంద్‌లో భాగంగా సోమవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద శాంతియుతంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్‌ను 1వ టౌన్ పరిధిలో అరెస్టు చేసి 3ఆ పట్టణ పోలీసుస్టేషన్‌కి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కనపర్తి గంగాధర్, గాలాజు శివాచారీలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసి 5వ పట్టణ పోలీసుస్టేషన్‌కి తరలించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఊరందూరు సురేంద్రబాబులను అరెస్టు చేసి 1వ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు రిమాండు జగన్ పైశాచికత్వానికి పరాకాష్టన్నారు. 16నెలలు జైలు జీవితం గడిపినాడు కాబట్టే అందరినీ కూడా జైలు పాలు చెయ్యాలని చూస్తున్నాడన్నారు. గతంలో అనేకసార్లు మేము విన్నాం అవినీతిపరులు రాజ్యమేలితే నిజాయతీపరుల జైలు పాలు అవుతారన్న ఫిడెల్ క్యాస్ట్రో మాటలు

నిజమైనాయన్నారు. చంద్రబాబు రిమాండు రాబోయే సార్వత్రిక ఎన్నికలకు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు.

నోటీసును తిరస్కరించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంటు కేసులో కోర్టు 14 రోజులు జైల్లో ఉంచమని తీర్పు నివ్వడంతో రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడంతో సోమవారం తెల్లవారు జాము నుండే మూడో రోజు కూడా నగర, రూరల్ నియోజకవర్గంలో టీడీపీ నేతలను గృహనిర్భంధాలలో ఉంచి పోలీసులు పహారా కాస్తున్నారు. ఈ తరుణంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి నోటీసులు ఇవ్వడానికి పోలీసులు ఆయన వద్దకు హౌస్ అరెస్టు నోటీసుతోపోగా నన్ను ఇంట్లో నిర్భంధించడం సరే, అయితే నా ఇంటి చుట్టుపక్కల దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేయడం వల్ల వందలమంది పోలీసులను పెట్టి ఈ ప్రాంతంలో ఉన్న వచ్చిపోయే స్థానిక ప్రజలను మీరు ఎక్కడికి వెళ్ళుతున్నారు అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తూ వారిని ఇబ్బందికి గురిచేయడం సరికాదని అందువల్ల తననే మీరు ఈ జిల్లాలో ఉన్న ఏ పోలీసుస్టేషన్‌కి అయినా తీసుకునిపోయి స్టేషన్‌లో అయినా ఉంచమని, లేదా లాకప్‌లో అయినా ఉంచమని, నాకు దానివల్ల ఎలాంటి ఇబ్బంది లేదని దానికి సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అరెస్టు నోటీసులు ఇచ్చేందుకు వచ్చిన పోలీసులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చెప్పారు. సోమవారం

మాట్లాడుతూ నేను ఇక్కడ ఉన్నందువల్లే ఇక్కడ స్థానికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నాకు పోలీసులపై ఎలాంటి కోపమూ లేదని, మీ ఉద్యోగ ధర్మాన్ని మీరు నిర్వర్తిస్తున్నారని అయితే నావల్ల చుట్టుపక్కల ప్రాంతాల స్థానికులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే నన్ను ఇక్కడ నుంచి ఎ పోలీసుస్టేషన్‌లోనైనా ఉంచమని, మీ ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలంటూ హౌస్ అరెస్టు నోటీసును తీసుకోకుండా సున్నితంగా తిరస్కరించారు. ఏ విషయమైనా తెలియపరచాలని అప్పటి వరకు వేచి ఉంటానని శ్రీధర్‌రెడ్డి పోలీసులకు తెలిపారు. తరువాత డీఎస్పీ వచ్చి బారికేడ్లు తొలగించడం కుదరదనడంతో అయితే నేను ఇంట్లో ఉండనంటూ బయటకు వెళ్ళేందుకు శ్రీధర్‌రెడ్డి ప్రయత్నించడంతో ఎమ్మెల్యే ఇంటి గేటును పోలీసులు మూసివేశారు. దీంతో శ్రీధర్‌రెడ్డి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అనంతరం ఎస్సీ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరిక మేరకు మాగుంటలేఅవుట్‌లో ఉన్న బారికేడ్లను తొలగించి ఆయన ఇంటి వరకు మాత్రమే బారికేడ్లు ఏర్పాటు చేయడంతో శ్రీధర్‌రెడ్డి ఎలాంటి అభ్యంతరం తెలపకుండా హౌస్‌అరెస్టు నోటీసును అందుకోవడంతో అక్కడ ప్రశాంతత నెలకొంది.

మూడో రోజుకు చేరిన పొంగూరు నారాయణ హౌస్ అరెస్టు

తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ మూడోరోజు కూడా పోలీసులు ఆయనను గృహనిర్భంధంలో ఉంచారు. నారాయణ మెడికల్ కళాశాలలోని ఆయన నివాసానికి చేరుకుని పోలీసులు హౌస్‌అరెస్టులను అందచేశారు. ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదని ఆయనకు పోలీసులు సూచించారు.

రాష్ట్రంలోనే సర్వేపల్లిని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

వెంకటాచలం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త రాష్ట్రంలోనే సర్వేపల్లి నియోజకవర్గని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విషయంలో రాజీనడకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేయటం జరిగిందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలో పరిదిలో వెంకటాచలం వడ్డిపాళెం గ్రామంలో 40 లక్షలతో స్మశాన వాటికను ప్రహరిగోడను సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ గ్రామాల్లో సాగునీరు సౌకర్యం సిమెంట్ రోడ్లు,సైడ్ కాలువలు అలయ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా అభివృద్ధి చేశామన్నారు.ఎన్నో ఎళ్లుగా వడ్డిపాళెంలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేక ఎంతో విలువైన భూమి కబ్జాకు గురవుతుందని తమ దృష్టికి తీసుకోని రావడంతో నుడా నిదులు మంజూరు చేయించి గోడ నిర్మాణం పూర్తి చేశామన్నారు.గ్రామాలకు సంబదించి ప్రజలు కోరుకున్న పనులు పూర్తి చేయటం జరిగిందన్నారు.దీంతో ప్రజలు సంతోషం వ్యక్త చేస్తూ బ్రహ్మరదం పట్టడం జరుగుతుందన్నారు.175 నియోజకవర్గలో సర్వేపల్లిని అగ్రస్థానంలో నిలనడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు మంత్రి సృష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణికి జిల్లా వైసిపి ఉపాధ్యాక్షలు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. .ఈకార్యక్రమములో తహశీల్దార్ కృష్ణ,ఎంపీడీవో రమేష్,అన్ని శాఖలదికారులు పాల్గోన్నారు.

150 కుటుంబాలు మంత్రి కాకాణి సమక్షంలో వైకాపాలో చేరిక

వెంకటాచలంలోని వడ్డిపాళెం కసుమూరు గ్రామాలకు చెందిన 150 కుటుంబాలు జిల్లా వైసిపి ఉపాధ్యాక్షలు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు.మందుగా మంత్రి కాకాణి గోలగమూడి రోడ్డు వద్ద నుంచి 200 బైక్ ర్యాలీతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.పార్టీలో చేరిన వారికి మంత్రి కాకాణి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున చేపట్టడంతో యువత పార్టీలో చేరేందుకు మందుకు రావడం జరుగుతుందన్నారు.పార్టీలో చేరిన వారికి పార్టీ అండగా ఉండి గుర్తింపు వస్తుందన్నారు.అందరు కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయలన్నారు.

బంద్‌ను సమీక్షించిన ఎస్పీ

నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు11, ప్రభాతవార్త టీడీపీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు నగరంలోని ముఖ్య కూడళ్లను సందర్శించి బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. బంద్ కారణంగా జిల్లా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం. కేపీఆర్ పెట్రోల్ బంకు, ఆర్టీసీ బస్టాండ్, గాంధీ బొమ్మ, నర్తకి సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం, మాగుంట లేఅవుట్, అయ్యప్ప గుడి, డైకస్ రోడ్డు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేసి, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో బస్టాండ్‌లలో, రైల్వే స్టేషన్‌లలో, ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెట్లు, పెట్రోలింగ్‌తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు జిల్లాలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంది. ఎటువంటి నిరసనలు, ధర్నాలు, బండ్‌లకు అనుమతించలేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజల సాధారణ జనజీవనం, రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలిగించినా రోడ్లపైకి వచ్చి అల్లర్లకు పాల్పడినా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆయా పోలీసు స్టేషన్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామకళ్యాణం



కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రుత్వికులు , శ్రీకాంత్‌స్వామి స్వామి నాగరాజాచార్యులు సీతారాముల కళ్యాణం కనులారా చూసిన , చెవులారా విన్న ముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. పితృవాక్య పరిపాలకుడు, ఆడిన మాట జవదాటని గుణవంతుడు శ్రీరాముడేనన్నారు. ఇక్ష్వాకుల వంశకీర్తిని ఇనుమడింప చేసిన శ్రీరామచంద్రుడు లోక ప్రసిద్ధి పొందాడన్నారు. అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చన మధ్య కన్నుల పండుగగా సాగింది. అంతకముందు ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పసుపు, కుంకుమ, తలంబ్రాల బియ్యం , గాజులు కానుకగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఊహించని స్థాయిలో భక్తులు హాజరయ్యా స్వామి వారికి ప్రత్యేక కానుకలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు పరాంకుశం శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు, జయప్రకాష్ స్వామి, ప్రసాద్ స్వామి, నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ

ఈ సందర్భంగా కళ్యాణ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఊహించని స్థాయిలోభక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆస్ట్రేలియాకు చెందిన సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య, శ్రావణి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

వైభవంగా శ్రీదేవి-భూదేవి సమేత శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం

బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీదేవి-భూదేవి సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ కళ్యాణం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముత్యాల తలంబ్రాలు,మంగళవాయిద్యాలు నడుమ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.కళ్యాణం ఉభయకర్తలుగా కొండాప్రసాద్. కామాక్షి, యినుగూరు సుబ్బారావు, వసంతలక్ష్మీ, రాచూరు లక్ష్మణరావు, విజయ,కాకరపర్తి ప్రభాకర్, రమాదేవి వ్యవహరించారు.కార్యక్రమంలను గౌరవ సలహాదారులు ఇనుగూరు బాలయ్య, ప్రెసిడెంట్ యిమ్మడిశెట్టి గోవిందయ్య, వైస్ ప్రెసిడెంట్ గుబ్బా లక్ష్మణరావు, గాదంశెట్టి శ్రీనివాసులు,కొత్తూరు శేషగిరిరావు, కాకుమాను సుదీర్,కొనిజేటి రవీంద్రబాబు, తెలనాకుల ఆదినారాయణరావు, సెక్రటరీ ఇనుగూరు సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ తెల్లనాకుల సుబ్బారావు, జొన్నలగడ్డ ప్రకాష్‌రావు, రాచూరు లక్ష్మణరావు, కాపుగంటి సుబ్బారావు, కారంశెట్టి ప్రసాద్, గాదంశెట్టి చెంగలరావు, కల్లూరు హజరత్‌రెడ్డి,కనిశెట్టి శివకుమార్,సివిర్,బుచ్చి సుబ్బారావు తదితరులు పర్యవేక్షించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గోని కళ్యాణం తిలకించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని తిరుమలేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో 55 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదు దారులు అందరికి భోజనాలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాట్సప్ కాల్ లేదా సోషల్ మీడియా ద్వారా ఇన్వెస్ట్‌మెంట్/ సేల్ టాస్క్ పేరిట పార్ట్ టైం జాబ్స్(వర్క్‌ఫ్రం హోమ్) ఇప్పిస్తామని అశ చూపి లక్షలు కాజేసే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత, ప్రజలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. కార్పొరేట్ మెడికల్ కళాశాలలో సీట్లు, విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసపూరిత మాటలు చెప్తూ నగదు తీసుకునే వ్యక్తులను నమ్మి జీవితాలు చిన్నాభిన్నం చేసుకోవద్దని, పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. మిస్సింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తప్పిపోయిన వారిని సంబంధీకులకు అప్పగించాలని, లోతుగా దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మహిళలను వేదింపులకు గురి చేయటం అదనపు కట్నం కోసం ఇంటి నుండి గెంటివేయడం, అత్తింటి వారి వేదింపులకు గురవుతున్న మహిళా సంబంధిత ఫిర్యాదులలో అలసత్వం లేకుండా వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాలను చక్కదిద్దాలని తెలిపారు. నమోదు కాబడిన దొంగతనం కేసులలో బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తును రికవరి చేసి బాధితులకు అందజేయాలని సిబ్బందికి పేర్కొన్నారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో ఉద్యోగాల పేరుతో మోసం, సైబర్ నేరాలు, మిస్సింగ్, కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, సైబర్ మోసాలు, ఎంసెట్ కౌన్సెలింగ్ పేరిట మోసం, తల్లిదండ్రులు వేదింపులు, భర్త అత్తారింటి వేదింపులు, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డితో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, క్రైమ్స్)ప్రసాద్, ఎస్‌బీ సీఐ మధుబాబు, స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభిషేక పూజలు

కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి కుంభార్చన, అగ్ని ధ్యానములు, విశేష హోమాలను , పుణ్యాహవాచనం, అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా అద్దంకి శ్రీనాథ్ ప్రసాద్, పి. కమలాకర్, కారంశెట్టి కిరణ్‌కుమార్, తురకా మల్లికార్జున్‌రావు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ, ఊంజల సేవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు పరాంకుశం శ్రీనివాసాచార్యులు, శ్రీకాంతాచార్యులు, నాగరాజాచార్యులు, కృష్ణమాచార్యులు, జయప్రకాష్ స్వామి, ప్రసాద్ స్వామి, నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

జనసేన నాయకుల హౌస్‌అరెస్టు

నెల్లూరు,సెప్టెంబరు11 ప్రభాతవార్త-విద్య తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆపార్టీ నాయకులు ప్రకటించిన రాష్ట్ర బంద్‌కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు తెలుపటంతో సోమవారం నగరంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు జనసేన పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేశారు. ఇందులో భాగంగా ఆపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్‌ను బాలాజీనగర్ పోలీస్‌స్టేషన్ సిఐ రాములు నాయక్ హౌస్ అరెస్టు చేశారు. ఇంటి నుండి నాయకులను బయటను రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు గనుకులను స్టేషన్‌ను రావాలని పిలువగా చట్టానికి తాము వ్యతిరేకులము కామని, హౌస్ అరెస్టుకైనా లేదా తమను అరెస్టు చేసి తీసుకువెళ్లేందుకైనా ముందస్తుగా నోటీసులు ఇవ్వాలనినోటీసులు ఇవ్వని పక్షంలో తాము అరెస్టును వ్యతిరేఖిస్తామని తెల్చిచెప్పారు. ఈ క్రమంలో పోలీసులకు గనుకుల కిషోర్‌కు కొద్దిమేర వాగ్వాదం జరిగింది. చివరికి పోలీసులు హౌస్ అరెస్టు నోటీసులు ఇచ్చి వారిని ఇంటి నుండి బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గనుకుల మాట్లాడుతు అక్రమ అరెస్టులతో ప్రజా స్వామ్యాన్ని అడ్డుకోలేరన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ మాటే తమ బాట అని ఆయన కోసం ఎంత దూరమైనా వెళ్లతామని స్పష్టంచేశారు. ఏ అరెస్టుకైనా ఓ పద్ధతి ఉంటుందని చంద్ర బాబు అరెస్టు మాత్రం పూర్తి అప్రజాస్వామికంగా జరిగిందని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

12న ఉచిత వైద్య సలహా శిబిరం

బిట్రగుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఈ నెల 12వ తేదిన నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచిత వైద్య సలహా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. కడనూతలలోని సచివాలయం వద్ద ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని ఈ శిబిరంలో కీళ్ళు, ఎముకుల వ్యాధి నిపుణులు, సాధారణ ఫిజీషియన్,శస్త్ర చికిత్స నిపుణులు, కంటి నిపుణులు పాల్గొంటారని కావున ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఆసుపత్రి ద్వారా ఉచిత వాహనంలో తీసుకెళ్లి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

ఎక్సెల్ బైకు ను ఢీ కొట్టిన మీనీ వ్యాను...వ్యక్తికి తీవ్ర గాయాలు

వరికుంటపాడు,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : మీనీ వ్యాను ఎక్సెల్ బైకును ఢీ కొట్టిన ఘ టనలో వ్యక్తి కి తీవ్రగాయాలైన సంఘ టన వరికుంటపాడు బస్‌స్టాండ్ సెంటర్ సోమ వారం సా యం త్రం చోటుచేసుకుంది.స్థాని కులు తెలిపిన వివరాల మేరకు పా మూరు నుండి దుత్తలూరు వైపు వెళ్తున్న మీనీ వ్యా ను,పొలం లో నుండి ఇంటికి వెళ్తున్న అండ్రా భాస్కర్ రెడ్డి ఎక్స్‌ల్ బైకు వెలుతుండగా బస్‌స్టాండ్ సెంటర్ లో ఢీ కొట్టగా,తీవ్ర గాయాలు కాగా అతనిని మొదట స్తానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకువెళ్ళి ప్రధమ చికిత్స చేయించారు.మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో ఆత్మకూరు కు,అక్కడి నుండి నెల్లూరు కు తరలించారని సమాచారం.కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ శ్రీనివాస్ తెలిపారు.

స్పందన కు తిరుగుడే తప్ప పరిష్కారం శూన్యం

వరికుంటపాడు,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : జగన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి కాళ్ళ చెప్పులు అరి గేలా తిరిగి అనేక మార్లు వినతి పత్రాలను అందించిన ,వాటినీ ఏ అధికారి పరిష్కారం చూపడం లేదంటూ స్వయానా అధికార పార్టీ సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యాక్రమములో వరికుంటపాడు గ్రామ పం చాయతీ లో ఎస్సీ,ఎస్టీ,ఓసీ లబ్దిదారులు ఎన్‌పిఐ ద్వా రా నివేశన స్థలాలను చూపాలనీ ,పట్టాలు మంజూరు చేయాలనీ తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్,ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవిలకు సర్పంచ్ వినతిపత్రాన్ని అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుండి మండల స్థాయి నుండి జిల్లా ఉన్నతాధికారి వరకు పలు మార్లు వినతిప్ర తాలను అందజేశామనీ ,కానీ నేటికి ఆ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు .గ్రామంలోకి వెళ్ళ లబ్దిదారలు అడిగే ప్రశ్నలకు తమ వద్ద సమాధానం లేకుండా పోయిందనీ,ప్రజలకు న్యా యం చేయాలనే ఉద్దేశంతో నే సర్పంచ్ గా నిలబడి,ప్రజల మద్దతూతో గెలిస్తే వారి కి వచ్చిన సమస్యలను పరిష్కరించలేని పరిస్థితి నెలకొని ఉందనీ,కాబట్టి మండలానికి క్రొత్త గా వచ్చిన ఎంపిడిఓ ,తహశీల్దార్ లు చోరవ చూపి ,సమస్యను పరిష్కరించాలనీ కోరారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : కోవూ రులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహో త్స వాలు అంగరంగ వైభవంగా కొనసా గుతున్నాయి. ప్రాత:కాలమునే స్వామి వారికి ప్రభాతసేవ, అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు రాఘ వాచా ర్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఆల యాన్ని విద్యుద్దీ పాలతో అత్యం త వైభవంగా అలంకరించారు. పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభయ కర్తలుగా గాదిరాజు శ్రీనివా సులురెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దండి సురేష్, కుటుంబ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మూత పడిన విద్యా సంస్థలు

వెంకటాచలం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త వెంకటాచలం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలు బ్యాంక్‌లు అంగడలు మూత బడ్డాయి చంద్రబాబు నాయడు అరెస్ట్‌ను నిరసిస్తూ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి బంద్‌కు పిలుపు నిచ్చారు.దీంతో వెంకటాచలం పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు.బంద్ చేస్తున్న టిడిపి నాయకులను పోలీసు స్టేషన్ తరలించారు.రాజా యాదవ్ వల్లూరు రమేష్, ఉప్పలపాటి దనుంజయ్య,కంది మల్ల సతీష్,స్టేషన్‌కు తరలించారు.దీంతో పోలీసులకు టిడిపి నాయకులకు మద్య వాదనలు చోటుచేసుకున్నాయి.శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అరెస్ట్ చేస్తారని ప్రశ్నంచారు.

వింజమూరులో బంద్ పాక్షికం

వింజమూరు,సెప్టెంబర్11,ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు రిమాండ్ విధించిన సంద ర్భంగా సోమవారం టిడిపి నాయకులు వింజమూరులో బంద్ నిర్వహించారు. పాతబస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్ళి పాఠశాలలను, దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుదీర్ఘంగా ముఖ్యమంత్రిగా పాలన సాగించిన చంద్రబాబు నాయుడును వైసిపి కక్షపూరిత ధోరణితో చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రజలు గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఈప్రభుత్వ పాలనను గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి బుద్ధి చెబుతారన్నారు. అనంతరం వింజమూరు ఎస్ఐ కోటిరెడ్డి శాంతిభద్రతల దృష్ట్యా టిడిపి నేతలను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బైండోవర్ చేశారు. సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసునాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, పాములపాటి మాల్యాద్రి, జనసేన నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతల ధర్నాతో అట్టుడికిన మర్రిపాడు

మర్రిపాడు,సెప్టెంబర్11,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడుఅక్రమ అరెస్ట్‌ను ఆపై 14రోజుల రిమాండ్‌కు నిరసన తెలుపు తూ మర్రిపాడు మండల కేంద్రంలో మండల టిడిపి నాయకులు , కార్య కర్తలు అక్రమ అరెస్ట్‌ను , 14రోజుల రిమాండ్‌కు వ్యతిరేకంగా ధర్నాలు, ర్యాలీ నిర్వహించారు. మర్రిపాడు బ స్టాండ్ సెంటర్‌లో దుకాణాలను మూత వేయించిప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపిస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్‌ను జీర్జించుకోలేకపోతున్నామంటూ మర్రిపాడు మండలం అట్టుడికేలా ధర్నా నిర్వహించారు. సైకో పోవాలి - సైకిల్ రావాలి అంటూ నినాదాలతో మండల కేంద్రంలో మార్మోగించి ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ కక్షపూరితంగా చేశారని, చట్టానికి విరుద్ధంగా లేనిపోని అక్రమ కేసులు బనాయించి టిడిపి నాయకుల నుండి కార్యకర్తలవరకు వారి మనోభావాలు దెబ్బతినేలా ఆందోళనకు గురి చేస్తూఅక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. నెల్లూరు-ముంబాయి రహదారిపై వాహనాల రాకపోకలను అడ్డు కొని బంద్ నిర్వహించారు. సిఐ జి.వేణు మండల కేంద్రానికి వచ్చి ధర్నాలు ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను , కార్యకర్తలను అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు , శాఖమూరి నారాయణనాయుడు, ఆరికట్ల పుల్లయ్య, వెలగాల వెంకటేశ్వర్లు, పాశెం పోలయ్య, చంద్రబాబు, పెంచలయ్య, తమటం గురువారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల ముందస్తు చర్యలు...జలదంకి లో బంద్‌నిల్

జలదంకి,సెప్టంబర్11,ప్రభాతవార్తః పోలీసుల పటిస్ట ముందస్తు చర్యల ఫలితంగ టి.డి.పి పిలుపునిచ్చిన బంద్ ప్రభావం జలదంకి మండలంలో సోమవారం కనిపించలేదు.ఉదయంనుంచే ఎస్.ఐ ఆదిలక్ష్మి తనసి బ్బందితో జలదంకి ప్రధానకూడళ్ళలో గస్తీతిరుగుతు పోలీసులను మోహరించారు..పలుగ్రామాలలో ఆయా పంచాయతీల లీడర్లను హౌస్‌అరెస్ట్,స్టేషన్‌కు తరలింపు వంటి జాగ్రత్తలు తీసుకున్నా రు.అంతేకాకుండా ఎలాంటి నిరసనలు,బంద్‌కు అనుమతులులేవు,ఎవరైనా బలవంతంగ విద్యా,వ్యాపారసంస్తలను మూయిస్తే కఠినచర్యలు తప్పవంటు హెచ్చరించారు.ఉదయంనుంచి సాయంత్రం వరకు ఎక్కడా పట్టుసడలనివ్వలేదు ఫలితంగ రోజువారి కార్యక్రమాలు ఎలాంటి అటంకం లేకుండా సాగాయి. మారుమూలపల్లె చామదల, ఎల్.ఆర్ అగ్రహారంలో మాత్రం కొద్దిసేపు టి.డి.పి నాయకులు,కార్యకర్తలు కొంతహడావుడి చేశారు.తెలుసుకున్న ఎస్.ఐ హుటాహుటిన ఆరెండు గ్రామాలకు వెళ్ళి వారిని అదుపులోకి తీసుకున్నారు.అంతకుమించి ఏగ్రామంలోకూడా బంద్‌ప్రభావం కనిపించలేదు. ఫలితంగ రోజువారి కార్యకలాపాలు ఎదావిదిగ సాగాయి.సాగాయి.దీంతో ప్రజలు,ప్రయాణీకులకు అసౌకర్యంలేకుండా ఊపిరిపీల్చుకున్నారు.

ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

నెల్లూరు,సెప్టెంబరు11 ప్రభాతవార్త-విద్య నెల్లూరు రూరల్ పరిధిలోని ములిముడి పంచాయితీలో గల ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ ఆద్వర్యంలో మధ్యాహ్న బోజనంకు తినేందుకు అవసరమైన పేట్లు,గ్లాసులతో పాటూ విద్యా సామాగ్రి అయిన పెన్నులు , పెన్సిల్స్, నోట్‌బుక్స్, కలర్ పెన్సిల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా గ్రామ సర్పంచ్ కరుణాకర్ పాల్గొని విద్యార్థులకు వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సహార ఎడ్యుకేషనల్ రూరల్ డెవలెప్మెంట్ సొసైటీ వారు తమ గ్రామంలో విద్యార్థులకు సాయం చేయటం సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్ యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎస్.దోనీభాషా, నవీన్, ఉపాధ్యాయులు సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో గట్టి బందోబస్తు

ఉదయగిరి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో తెలు గుదేశం పార్టీనాయకులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ్ని ఏసిబి అధికారులు అరెస్టు చేసిన నేపద్యంలో టిడిపినాయకులు,కార్యకర్తలు రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. జిల్లాఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం 144 సెక్షన్ అమలులో వున్నందున గుంపులుగా ఉండరాదని,దర్నాలు రాస్తారోకోలు అను మతి లేదని ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి.గిరిబాబు ఉదయగిరి బస్టాండ్‌సెంటర్‌లో తెల్లవారు జాము నుం డే ఎస్ఐ ఇంద్రసేనారెడ్డితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉదయగిరి ఎంపిడిఒకి ఘన సన్మానం

ఉదయగిరి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త ఉదయగిరి ఎంపిడిఒగా బాద్యతలు స్వీకరించిన ఈశ్వరమ్మను ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మండలం లోని పలు అంశాలపైన చర్చించామని జగనన్న ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈనెల 30 వ తేది నుండి వచ్చే నెల 22 వ తేది వరకు ప్రతి ఇంటికి టీంలుగా వెళ్లి ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ప్రతి ఒక్కరికి వైద్యం అందే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, కలిసి ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల వద్దకు వెళ్లాలని వైద్యం అవసరమైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ వైద్యం అందేలా కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల కార్యలయం సిబ్బంది పాల్గోన్నారు.

నాయకుల అరెస్టులతో కావలిలో కానరాని బంద్

కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త టిడిపి, జనసేన పార్టీల నాయకుల అరెస్టులతో కావలి పట్టణం లో సోమవారం బంద్ ప్రభావం కానరాలేదు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. జనసేన పార్టీ కూడా ఈ బంద్‌కు మద్దతు ఇచ్చింది. ఇరు పార్టీల నాయకులను తెల్లవారుజాము నుండే పోలీసులు హౌస్ అరెస్ట్‌లు చేశారు. పట్టణంలో 144 సెక్షన్ అమలులో వుందని పోలీసులు హెచ్చరికలు చేశారు.తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు రెండు సార్లు బయటకు వచ్చేందుకు ప్రయత్నించినా పోలీసులు అడ్డుకున్నారు. జనసేన పార్టీ నాయకుడు సిద్దు బంద్‌కు మద్దతు తెలిపేందుకు రాగా ఆయనను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషనకు తరలించారు. ఎక్కడపడితే అక్కడ హౌస్ అరెస్టులు, అదుపులోకి తీసుకోవడంతో కావలి పట్టణంలో బంద్ ప్రభావం కనిపించలేదు.కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు బ్యాంకులను, విద్యాసంస్థలను, కొన్ని చోట్ల షాపులను మూసివేయించి తమ ఉనికి చాటుకున్నారు. రోడ్లపైన, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పట్టణంలోని పలు కూడళ్ల వద్ద పోలీసులు నిఘా వుంచడంతో ఎవరు బంద్ చేసేందుకు రాలేకపోయారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు.

స్పందన అర్జీదారులకు భోజన పొట్లాలు పంపిణీ

కావలి,సెప్టెంబరు 11 ప్రభాతవార్త కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ సభ్యు లు, రక్తదాత పర్వతరెడ్డి వేణుగోపాలరావు సహ కారంతో భోజన పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ చేవూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తమ సమస్యల పరి ష్కారం కోసం వచ్చే స్పందన అర్జీదారులకు ఆర్డీవో శీనానాయక్ రెడ్‌క్రాస్ ద్వారా ఆకలి తీర్చడం అభినందనీయమని తెలిపారు. దాత వేణుగోపాల్‌ను అభినందించారు. రెడ్‌క్రాస్ సిబ్బంది పద్మావతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెప్పిన మాట వినలేదని నన్ను వేధిస్తున్నారు

అనంతసాగరం, సెప్టెంబర్11,ప్రభాతవార్త: అనంతసాగరం మం డలం వెంగంపల్లి గ్రామంలోని కొందరు వ్యక్తులు చెప్పిన మాట వినలేదని వేధిస్తున్నారని అంగన్‌వాడీ టీచర్ ఎర్రగుంట గిరిజ ఆ వేదన వ్యక్తం చేశా రు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లా డుతూ వెంగంపల్లి గ్రామంలో 20సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తు న్నానన్నారు. గ్రామానికి చెందిన వ్యక్తులు తనపై పగబట్టి నా విధుల్లో తలదూరుస్తున్నారని తన ఉద్యోగం తీసేసేందుకు ప్రయతిస్తున్నారని ఈ విషయం గురించి ఐసిడిఎస్ అధికారులకు కూడా తెలియజేశానన్నారు. గతంలో గ్రామంలో తనతో వ్యక్తిగత తగాదాలు ఉండడం వలన తనను ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

రెవిన్యూ సమస్యలను పరిష్కరించండి



సీతారామపురం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త సీతారామపురం స్థానిక తహసిల్దారు కార్యాలయం నందు నూతనంగా పదవీబాద్యతలు చేపట్టిన తహసిల్దారు ఎం. వి.కె సుధాకర్‌రావును వైసిపి రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ కార్యదర్శి రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి. సి అల్లూరు రాజు ,వైసిపి నాయకుడు పాలకొలను వెంకట్రామిరెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని అన్ని పంచాయితీలలోని రైతులు,ప్రజలు పలు రకాల భూ సమస్యలను ఎదుర్కుంటున్నారని వారి సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. అదే విధంగా అన్ని అర్హతలు ఉండి ఇంటి స్థలం లేని వారు ఇంకా వున్నారని వారందరికి ఇళ్ల స్థలం కేటాయించేలా చొరవ చూపాలన్నారు.

అల్లూరులో టిడిపి బంద్

అల్లూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్‌ను సోమవారం అల్లూరు మండల టిడిపి నాయకులు బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో అల్లూరు వీధుల్లో ర్యాలీ నిర్వహించి విద్యాసంస్థలు, బ్యాంకులు, దుకాణాలను మూయించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కొంతమంది టిడిపి నాయకులు వీధివీధి తిరుగుతూ బంద్‌ను ప్రశాంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, ఆట తిరుమల, కావలి వెంకయ్య,ముంతా రమేష్, దయాకర్, నీలపురెడ్డి హరీష్‌రెడ్డి, ఏగూరు శ్రీనివాసులు, రామిశెట్టి కృష్ణచైతన్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, బిట్రగుంట వెంకట చైతన్య, పొనకా హర్షిత్‌రెడ్డి, అల్లూరు మండ లంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉదయగిరి కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్

ఉదయగిరి సెప్టెంబర్ 11 ప్రభాత వార్త ఉదయగిరి మండలంలోని సబ్‌రి జిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అ కౌంటెంట్‌గా పివీ కిషోర్ కుమార్‌యా దవ్ బాద్యతలు చేపట్టారు.ఎస్ఒటి మ మత తెలిపారు. గతంలో ఈయన బా లాజి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో వి ధులు నిర్వహిస్తు ఇక్కడికి బదలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సంద ర్భంగా కిషోర్ మాట్లాడుతు కార్యాల యానికి వచ్చిన బిల్లులు సకాలంలో పూర్తి చేస్తామని చెప్పారు.

ఖాకీలని కాపలా వాళ్ళుగా మార్చిన వైసీపీ

ఇందుకూరుపేట, సెప్టెంబరు 11,ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు అక్రమ అరెస్టుకి నిరసనగా టీడీపీ చేప ట్టే నిరసన కార్యక్రమాలకు జనసేన నాయకులు మద్దతు ఇవ్వాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కోవూరు నియో జకవర్గంలో జనసేన నాయకులు సన్నద్ధమ య్యారు. ఈ క్రమంలో పోలీసు వారు జనసేన పార్టీ కేర్ టేకర్ గుడి హరికుమార్‌రెడ్డి నివా సంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఇలా అరెస్ట చేయడం కరెక్ట్ కాదని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక పోలీసు వారిని వాళ్ల పనులు పూర్తిగా చేయనీయకుండా ఇలా ప్రతిపక్ష నాయకుల ఇళ్ళ దగ్గర వాచ్‌మెన్‌లాగా పెట్టి వాళ్ల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. వాళ్ళకి ఇస్తానన్న వారాంతపు సెలవులు ఏమయ్యాయి. మనం అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో లేము, రాజారెడ్డి రాజ్యాంగంలో ఉన్నాము. త్వరలో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, మాధవ్, మారుతీ, నాయబ్, అశ్వక్, కలీల్, జన సైనికులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులు నిరసన.. అరెస్టు చేసిన పోలీసులు

సైదాపురం, సెప్టెంబరు 11,ప్ర భాతవార్త టీడీపీ జాతీయ అ ధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సీఐడీ అరెస్టు చేసిన నేపధ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌లో భాగంగా మండల కేంద్రమైన సైదాపురంలోని బస్టాండ్ ప్రాం తంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నిరసన తెలుపుతూ రోడ్డుపై బైటాయించారు. దీంతో సైదా పురం ఎస్సై చల్లా వాసు ఆయన సిబ్బందితో కలిసి వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం బెయిల్‌పై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా వాసు మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉన్నందున మండలంలో ఎవరైనా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

రచ్చబండ ప్రారంభం

మనుబోలు, సెప్టంబర్11, ప్రభాతవార్తః మండ లంలోని మడనూరు గ్రామంలో శ్రీసేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీవరసిద్ధివి నాయకస్వా మిరచ్చబండను ఆదివారంరాత్రి ప్రారంభిం చా రు.శ్రీసేవానాదంట్రస్ట్ ఫౌండర్ శ్రీమాచిరెడ్డి శ్రీనాదరెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు సొసైటి ప్రసిడెంట్ మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి రచ్చబండను ప్రారంబించా రు.ఈ సంద ర్భంగ శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు 4లక్షలరూపా యలువెచ్చించి గ్రామస్తులు అడిగినవెంటనే నిర్మించామని ఈప్రాంతం ఇంజనీరింగ్ విద్యా ర్థులకోసం స్కిల్‌డవలప్‌మెంట్ ద్వారా వారికి ఉద్యోగాలుకల్పిస్తామని బరోసాఇచ్చారు.ఈసందర్భంగ గ్రామ మాజీసర్పంచ్ సి.పి.ఎంనేత కటివాల వెంక టేశ్వర్లు,టి.డి.పినాయకుడు నూనె లక్ష్మయ్య ఆగ్రామస్తులు శ్రీనాద్‌రెడ్డిని శాలువాలుకప్పి పూలమాలలతో సత్కరించారు.ఆగ్రామ బాలికలు సుస్మిత,పూర్ణిమ,చిన్నారుల కూచిపూడినృత్యం అందరిని ఆకట్టుకుంది.

చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా బంద్

మనుబోలు, సెప్టంబర్11, ప్రభాతవార్త ఃతెలుగుదేశం పార్టీ అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడ్ని అరెస్ట్‌చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తు సోమవారం మనుబోలు టి.డి.పి నేతలు బందు పాటించారు.పార్టీ నాయకులు గాలి రామకృ ష్ణారెడ్డి,రామిరెడ్డి,పొన్నూరు రామకృష్ణయ్య,శివుడు రాజాగౌడ్.కలికి రమేష్‌రెడ్డి,రావుల అంకయ్య ఆద్వ ర్యంలో స్కూల్లు,బ్యాంకులు మూయించారు.సి.ఐ సంఘమేశ్వరరావుతెలుగుదేశంపార్టీ నాయకులను కొందరిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ బంద్‌ప్రశాంతంగ ముగిసింది.

బోగోలులో బంద్ పాక్షికం

బిట్రగుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన బోగోలులో బంద్ పాక్షికంగా జరిగింది. విద్యాసంస్థలు మూతపడగా వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు యధావిధిగా పనిచేశాయి. బంద్‌కు పిలుపునిచ్చిన నేపధ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర టిడిపి కమిటీ పిలుపు ఇచ్చిన మేరకు బంద్‌కు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నూరుద్దీన్ తన సంఘీభావాన్ని తెలియజేశారు.

బిజెపికి ప్రజలలో విశేష ఆదరణ

బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలు పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నారని ఏపిలో బిజెపి పట్ల ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి .వంశీధర్‌రెడ్డి స్పష్టం చేశారు.మండలంలోని సాల్మాన్‌పురంలో బిజెపి నాయకులు అంకిరెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు యావత్ ప్రపంచం ఇప్పుడు భారతదేశం వైపు చూస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనను ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని ఆయన పేర్కున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో భారత్ ఎన్నో అద్భుతాలు సృష్టించందని చెప్పారు. ప్రస్తుతం ఏపిలో కూడా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరీ నాయకత్వంలో రానున్న ఎన్నికలలో బంటిరిగా పోటి చేసి తప్పకుండా బిజెపి కొన్ని స్థానాలు కైవశం చేసుకుంటుందని అన్నారు. క్షేత్రస్థాయిలో బిజెపిని మరింత బలోపేతం చేయనున్నట్లు వంశీధర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర నిధులతో నరసింహకొండకు రోప్ వే కూడా మంజూరు అయినట్లు వారు పేర్కున్నారు. కేంద్ర నిధులతో రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు అవుతున్నాయని వాటిల్ని పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవిలో మొదటి సారి వంశీధర్‌రెడ్డి బుచ్చిరెడ్డిపాళెం వచ్చిన సందర్భంగా నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ జి.వి కృష్ణారెడ్డి , సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, కాసా శ్రీనివాసులు,రామిశెట్టి మెహన్, గంజం పెంచలప్రసాద్, జల్లి పెంచలయ్య, మాటేటి రత్నప్రసాద్, గండి రఘురామయ్య, ఎన్.కె యశ్వంత్‌సింగ్, ముక్కు రాధాకృష్ణగౌడ్, పెజ్జాయి కృష్ణారెడ్డి, సతీష్‌కుమార్, ఎస్ కె.కె ఖాదర్‌భాషా, మాచవరం శ్రీనివాసులు,నిడిగల్లు శ్రీధర్, వై రోశిరెడ్డి, చేవూరు వినయ్ నారాయణ,పలువురు బిజెపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన.. బుచ్చి టిడిపి నేతల రాస్తారోకో

బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తు బుచ్చిరెడ్డిపాళెం టిడిపి నాయకులు ఉదయం నుండి ఆందోళనకు దిగారు. గ్లోబల్ స్కూల్ సమీపంలో టిడిపి యువతనాయకులు వింజం మహేష్‌నాయుడు,జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, మైనార్టీనాయకులు షబ్బీర్,సర్దార్,అక్తర్, మాజీ ఎంపిటిసి సభ్యులు చిలకా బాలకుమార్,పలువురు వాహనాలు నిలిపి వేసి రాస్తారోకు నిర్వహించారు.పార్టీ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణాను,వింజం రామానాయుడ్ని, జూగుంట పురుషోత్తమ్‌ను ఎస్ఐ వీర ప్రతాప్ అదుపులోకి తీసుకున్నారు. బండ్ల కొండయ్య ,యువతనాయుడు మహేష్,సాయి కొన్ని చోట్ల దుకాణాలు మూయించేందుకు ప్రయత్నించారు.ఎస్ఐ వీరప్రతాప్ ఎప్పటికప్పుడు టౌన్‌లో పర్యవేక్షిస్తు ఎక్కడ ఆందోళనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.అయితే ప్రవేటు పాఠశాలలు స్వచ్ఛంధంగా మూసివేశారు.బుచ్చిరెడ్డిపాళెంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎంతో అప్రమత్తంగా వ్యహరించారు.కొంతమంది టిడిపి నాయకులు పైన కేసులు నమోదు చేసినట్లు తెలిసింది.

చంద్రబాబు పై నిందలు వేయడం దుర్మార్గం

వరికుంటపాడు,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై అవినీతి మరకలు అంటించి,నిందలు వేయడం దుర్మార్గం అనీ వరికుంటపాడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ అన్నారు.మండలంలోని భోగ్యం వారిపల్లి కూడలిలో 565 వ జాతీయ రహదారి పై టిడిపి శ్రేణులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ముందుగా మండలంలోని కూడలి నుండి వేంపాడు రోడ్డు వరకు జాతీయ రహదారి పై ఆందోళన చేస్తూ ,పాదయాత్ర చూస్తు సైకో పోవాలీ – సైకిల్ రావాలి ,జగన్ అరాచక పాలనకు ముగింపు పలుకుదాం అంటూ ,చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు.నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకొని,పోలీస్ స్టేషన్ కు తరలించారు.టిడిపి నేతలు ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామములో టిడిపి నేత నాదెండ్ల రాజా ఆధ్వర్యంలో బంద్ ను చేపట్టారు.బ్యాంకును ,దుఖానాలను మూసివేయించారు.ఆయా కార్యక్రమములో టిడిపి నేతలు పోకా మహేష్, రవీంద్రబాబు,తెల్లగొర్ల వెంకటయ్య,నందిపాటి ఆరోన్ ,పాలకొల్లు భాస్కర్ రెడ్డి ,మాగంటి శాంతమ్మ ,అరుణ,వేమూరి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఉదయం నుండే ఉదయగిరి సిఐ గిరిబాబు నేతృత్వం లో వరికుంటపాడు,దుత్తలూరు ఎస్సై లు విజయ్ శ్రీనివాస్,ప్రభాకర్ లు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి,144 సెక్షన్ పటిష్టంగా అమలు చేశారు.

హాస్టళ్ళకు బిల్లులు ఇవ్వకుండా సియం జగన్మోహన్‌రెడ్డి విహార యాత్రలు చేయడం న్యాయమా?

కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త సంక్షేమ హాస్టళ్ళకు ఐదు నెలల నుంచి బిల్లులు రాక ఇబ్బందులు పడుతుంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లండన్లో విహార యాత్రలు చేయడం న్యాయమా అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మట్లాడారు జిల్లాలో సాంఘిక సంక్షేమ గిరిజన హాస్టల్స్‌లో డైట్ బిల్లులు జూన్ నుంచి రాకపోకవడంతో వారైన్లు అప్పులు తెచ్చి నాసిరకమైన పదార్థాలు పెడుతున్నారన్నారు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1450 రూపాయలు, 5వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 1250 రూపాయలు అతితక్కువ ధరతో మూడు పూటలా పూర్తిగా ఆహారం ఇవ్వడం చాలా కష్టమని తెలిపారు. చిన్న పిల్లలకు, బాలబాలికలకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకపోవడంతో డబ్బులు లేక అల్లాడిపోతున్నారని తెలిపారు. వచ్చిన డబ్బులు కూడా బిల్లులు అకౌంట్‌లో వేయడంతో బ్యాంకు వారు అప్పులకు జమ చేసుకుంటున్నారని తెలిపారు.దారుణమైన పరిస్థితులలో సంక్షేమ హాస్టల్స్ వున్నాయన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ హాస్టళ్ళల్లో విద్యార్థులు చేరడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో వున్న బాలికల హాస్టళ్లను ఎత్తివేయడంతో పెద్దపెద్ద కార్పొరేట్ పాఠశాలల్లో చేరలేక దళిత, గిరిజనులు ఉపాధి పనులకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం హాస్టళ్లలో నాడు-నేడు అని చెప్పి ఒక తలుపు కూడా పెట్టలేదని తెలిపారు. తలుపులన్ని ఊడిపోయి దోమలతో నిండిపోతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఒక్క దుప్పటి కానీ గ్లాసు కానీ ఇవ్వకపోవడంతో సంక్షేమ హాస్టళ్లలో అనాధ బిడ్డలుగా బతుకుతున్నారన్నారు. బడ్జెట్ పేరు చెప్పి అధిక ధరలకు కోటేషన్లు ఇవ్వడం వల్ల ఆ భారమంతా పిల్లల డైట్ బిల్లుల మీద పడి ఇబ్బంది జరుగుతుందన్నారు. అధిక కొటేషన్ల వల్ల 125 రూపాయలు వున్న కందిపప్పు 185 రూపాయలకు కొటేషన్ వేసి అధికారులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ దోపిడీ భారం పిల్లలపై పడుతుందన్నారు. కావున సమగ్ర విచారణ చేసి డైట్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు, హాస్టల్స్ మెయింటెనెన్స్ అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షులు సత్యవతమ్మ, హేమంత్, వినోద్, పవన్, మాలకొండయ్య, రాకేష్, శారద తదితరులు పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్‌రామ్ భవనానికి స్థలం కేటాయించండి

నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో సీమంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ పి.సుబ్బయ్య ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ భవనానికి సంబంధించి స్థలాన్ని కేటాయించాలని మాదిగలకు ఎటువంటి భవనం గాని, స్థలం గాని లేదు అని భవనం నిర్మించు టకు స్థలం గురించి గతంలో అనేక మార్లు కలెక్టర్ దృష్టికి వినతిపత్రం అందజేయడం జరిగిందని, మాదిగల సమావేశాలు సభలు అనేక రకమైన కార్యక్రమాలు జరు పుకొనుటకు ఒక భవనం అవసరమని తెలియజేశారు. గత కలెక్టర్ శేషగిరిబాబు స్థలం కేటాయించడం జరి గిందని, కానీ ఆ స్థలం ఎక్కడ అనేది చూపించటం జరగలేదని గతంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, బాబుజగ్జీవన్‌రామ్ భవనానికి స్థలం కేటాయిస్తే మీ మేలు మాదిగల మరచిపోరని సీమాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగలు పాల్గొన్నారు.

సోమశిల డ్యాం గేట్లు లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టాలి

నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా కలెక్టర్ నారాయణన్‌కు బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమశిల డ్యాం నుండికండలేరు జలాశయానికి నీరు విడుదల చేసి కుడి హెడ్ రెగ్యులేటర్ సరిగ్గా పనిచేయడం లేదు. నీరు విడుదల చేసే సమయంలోను నీటిని నిలుపుదల చేసే సమయంలో గేట్లు మోరాయిస్తూ ఉన్నాయి. సోమశిల డ్యాం 11-12 క్రస్ట్ గేట్లు యొక్క రబ్బర్ సీల్ హోల్స్ దెబ్బతిని 10 సంవత్సరాలయింది. అప్పటి నుంచి రబ్బర్ సీల్స్ కొత్తవి అమర్చలేకపోయారు. సోమశిల ఉత్తర కాలువ గేట్‌లోను లీకేజీ ఏర్పడి ఉంది. లీకేజీల మరమ్మత్తులు చేయని దాని వలన ఐదు టీఎంసీల నీరు సంవత్సరానికి వృధా అవుతుందని, నీటి వృధాను నివారించేందుకు పెండింగ్లో ఉన్న మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్‌ను రమేష్ కోరారు.

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి

నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులతో పాటు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ మీడియాతో మాట్లాడుతూ అడ్డగోలుగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలు సరైన వ్యాపారాలు లేక పనులు లేక, ఉద్యోగాలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితులు ఉన్నాయని, దీని మీద రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచేసి ప్రజలను ఇంకా ఆర్థికంగా ఇబ్బంది పాలు చేసిందని, కావున వెంటనే రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందిని రాష్ట్ర ప్రభుత్వానికి నెల్లూరు జిల్లా కలెక్టర్ ద్వారా తెలియజేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జిలాని, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్రతినిధి ఉమర్, జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్, మైనార్టీ నాయకులు రెహ్మాన్, వెల్ఫేర్ పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓడరేవులు, విమానాశ్రయాల నిర్మాణాలకు భూ సేకరణ పక్రియను త్వరగా పూర్తి చేయాలి

నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త రాష్ట్రంలో చేపట్టిన ఓడరేవులు, విమానాశ్రయాల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి వర్చువల్‌గా అమరావతి నుండి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమావేశమై రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట (శ్రీకాకుళం జిల్లా) ఓడరేవుల నిర్మాణాలకు సంబంధించి అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పక్రియ, నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పాల్గొని రామాయపట్నం, ఓడరేవు నిర్మాణానికి సంబంధించి చేపడుతున్న భూసేకరణ పక్రియ వివరాలను, పనుల పురోగతిని ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన రామాయపట్నం, మచిలీపట్నం, శ్రీకాకుళం జిల్లా మూలపేట ఓడరేవులకు సంబంధించి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకనుగుణంగా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఆయా ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోర్టుల నిర్మాణాల్లో భాగంగా భూ సేకరణ పక్రియతో పాటు పునరావాస కాలనీలకు సంబంధించిన భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ నేతల ధర్నా

నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: ఎమ్మార్పీయస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంద్‌కు మద్దతుగా సోమవారం నెల్లూరు నగరంలోని పెన్నా నది వద్ద ఎమ్మార్పీయస్, ఎంఎస్పి సంయుక్త ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఫలితంగా రాకపోకలు స్తంభించాయి. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని అందుకు నిదర్శనమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేయడమేనని ఎద్దేవా చేశారు. ఈ అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో, ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. తక్షణమే చంద్రబాబునాయుడును విడుదల చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీయస్ నేతృత్వంలో అనుబంధ సంస్థలను కలుపుకొని బలమైన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్పీ నాయకులు తాళ్ళూరు శేషయ్య మాదిగ, ఎంఎంఎస్ మహిళా నేత గంటపల్ల లక్ష్మమ్మ మాదిగ, కోళ్లగట్ల మణి తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో కానరాని బంద్

కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సోమవారం కోవూరు టీడీపీ చేపట్టిన బంద్ పూర్తిగా విఫలమైంది. సోమవారం టీడీపీ నేతలు ఉదయమే బంద్‌కు ఉపక్రమించగా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో రహదారిలో ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. దీంతో కోవూరులో యథావిధిగా అంగళ్లు, ఆటోలు, బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా నడిచాయి. లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, నేతలు బాలరవి, మల్లారెడ్డి, నాటకరాణి వెంకట్, వీరేంద్రనాయుడు, నాగరాజు, సీహెచ్ పెంచలయ్య, రమేష్ యా దవ్, మురళి, అమరేంద్రరెడ్డి, గోవిందు, లక్ష్మీ నరసింహారెడ్డి, చెంచు కిషోర్, ప్రసాద్, పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు.

మట్టి మాఫియాను అరికట్టాలి

కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేదని, రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని తరలిస్తారంటూ కోవూరు సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య మాట్లాడుతూ మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో పెన్నానది పొర్లు కట్టను ఆనుకుని 50 సంవత్సరాల నుంచి పోరంబోకు భూములను గిరిజనులను ప్రభుత్వం సాగు చేసుకోమని చెప్పి కుటుంబానికి 65 సెంట్లు ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఈ భూమిలో తాడిచెట్టు లోతుగా మట్టిని తీసి ట్రిప్పులు లెక్కన అధికార పార్టీ నాయకులు దోచుకుని అమ్ముకుంటున్నారన్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఇపనపటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టి ట్రాక్టర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బుజ్జయ్య, శ్రీనివాసరావు, ఎస్‌కే బాబు, చాన్‌బాషా, ఖాలేషా, లీలమ్మ, వెంకటేష్, రసూల్, మోహన్, సురేంద్ర, తదితరులు ఉన్నారు.

గాయత్రి కుటుంబానికి వైసీపీ నేతల వితరణ

పాటూరు(కోవూరు,) సెప్టెంబరు 11 ప్రభాతవార్త : కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన చింతగుంట గాయత్రి అనే బాలిక అనారోగ్యంతో మృతి చెందింది. ఈ బాలిక అంగవైకల్యంతో బాధ పడుతుండడంతో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తన సొంత నిధులను ప్రతి నెల రూ. 5వేలు ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం గాయత్రి మృతిచెందడంతో పాటూరు వైసీపీ నాయకులు విజయసేనారెడ్డి,ప్రసాద్, కేతా మల్లికార్జున్‌రెడ్డి ఆ కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఖర్మకాండలకు రూ. 5 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డిలు తమ సానుభూతిని తెలియజేశారు.

శాంతియుతంగా నిరసన చేసినా అరెస్టులు

కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసినా పోలీసులు అరెస్టులు చేయడం ఎంతవరకు సబబని మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రశ్నించారు. పోలీస్‌స్టేషన్ నుంచి సొంత పూచీ ఖర్చుతో విడుదలైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కావాలనే చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిందని, ఈ విషయాన్ని రాష్ట్రం లోని ప్రజానీకం పూర్తిగా గుర్తు పెట్టుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో రోజురోజుకు టీడీపీకి వస్తున్న ప్రజాధరణను ఓర్చుకోలేక ప్రభుత్వం ఈ అక్రమ అరెస్టులకు తెర తీసిందన్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని ప్రభుత్వం పూర్తిగా అవగతం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, నేతలు సునీల్‌రెడ్డి, బాల రవి, వెంకట్, శ్రీధర్‌నాయుడు, రమేష్ యాదవ్, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, విజయ్‌బాబు, జహంగీర్, మస్తాన్, శ్యామ్, మహేష్, కొండయ్య, సుబ్బానాయుడు, సాధిక్, పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణా వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం కె.వి.ఆర్.పెట్రోల్ బంక్ ఆపోజిట్ బిల్డింగ్‌లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు పల్లమాల శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకపాటి మాల్యాద్రి, ఎంప్లాయ్ అధ్యక్షులు సుంకు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎస్ఎస్‌యాదవ్, బీసీ యువజన అధ్యక్షులు పి.కిరణ్‌కుమార్, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంజం పెంచలప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, రజక సీనియర్ నాయకుడు పెంచలయ్య, జిల్లా కార్యదర్శి చిత్తలూరి రామయ్య, కావలి కన్వీనర్ మున్నూరు సుబ్బయ్య, బుచ్చి మండలం ఉపాధ్యాయులు గంజం ప్రదీప్, చిన్నఅంకయ్య, బీసీ మహిళలు కె.యశస్విని, సి.హెచ్.విజయలక్ష్మి, బీసీ యువజన విభాగం నాయకులు పెంచలబాబు, విశ్వసాయి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో జనసేన నేతల ఆందోళన

బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలో జనసేన నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాదవ్,కె.ప్రసాద్ తదితరులు చంద్రబాబునాయుడి అరెస్టుకు నిరసన తెలియజేశారు.అలాగే తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌ని రోడ్డు మార్గంలో అడ్డుకోవడం అప్రజాస్వామ్యకమని వారు ఖండించారు.రాష్ట్రంలో నియంత్రత్వ పాలన సాగిస్తున్నారని వారు విమర్శించారు. జరుగుతున్న పరిణామాలన్ని ప్రజలు గమనిస్తున్నారని సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సంగంలో పిచ్చికుక్క స్వైరవిహారం

సంగం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త సంగంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఆరుమందిని కరిచింది. వెంటనే గ్రామంలో కలకలం చేలరేగింది.విషయం తెలుసుకున్న తహసిల్దారు నాగరాజుప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వెంటనే డాక్టర్‌నిగాయపడ్డ వారందరికి సరైన వైద్యం చేయాలని ఆదేశించారు. గ్రామంలో వెంటనే కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయితీ సిబ్బందిని ఆదేశించారు.

బంద్ చేసేందుకు వెళ్లనీయకుండా టిడిపి నేత మాలేపాటిని అడ్డుకున్న పోలీసులు

కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారంరాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కావలిలో బంద్ నిర్వహించేందుకు వెళ్లనీయకుండా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని, టిడిపి నేతల్ని, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అంతేకాకుండా కావలి పట్టణ, రూరల్ మండల నాయకులను కూడా పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేస్తూ ఎవరు రోడ్డు మీదకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. 144 సెక్షన్ వుండడంతో కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మాలేపాటిని హౌస్ అరెస్ట్ చేయడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ జనసేన పార్టీ నాయకులతో కలిసి టిడిపి నేతలు ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని టిడిపి, జనసేన నాయకులతో కొద్దిసేపు వాగ్వాదంకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొనింది. మా నాయకులు నారా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడంతో టిడిపి రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునివ్వడంతో బంద్‌ను నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. మాలేపాటి సుబ్బానాయుడు పార్టీ కార్యాలయం నుండి రెండు సార్లు బంద్ చేయడానికి రోడ్డుపైకి రావడంతో బంద్‌కు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు అడ్డుకున్నారు. ఆ సమయంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం మాలేపాటికి పోలీసులు సర్దిచెప్పడంతో మాలేపాటి తిరిగి పార్టీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, 40 సంవత్సరాలు మచ్చలేని నేతగా వున్న మా నాయకుడు నారా చంద్రబాబునాయుడుని ఎఫ్‌ఐఆర్‌లో పేరు లేకపోయినా అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. జగన్‌రెడ్డి జైలుకు వెళ్లాడని చంద్రబాబునాయుడుని కూడా జైలుకు పంపాలనే ఉద్దేశంతో కేసులను తారుమారు చేసి అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసులను అడ్డుపెట్టుకొని ఈ ప్రభుత్వం అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వస్తుంటే ఆయనను అడుకున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లికి వస్తే మా సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఎన్ని రోజులు పోలీసులను ఈ విధంగా అడ్డుపెంటారో చూస్తామని మండిపడ్డారు. మా ఇంటికి వస్తుంటే పోలీసులు ఆపుతున్నారని ఇదేమిటో అర్థం కావడం లేదన్నారు. సైకో పాలనకు త్వరలోనే తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ అమానుషం

మర్రిపాడు,సెప్టెంబర్11,ప్రభాతవార్త: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా మర్రిపాడు మండల కేంద్రంలోని స్వగృహంలో మీడియా మిత్రులతో ఉదయ గిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతారీత్యా జరిగే విపత్తులు కాదు అని కావాలని రాక్షసరాజకీయం అవలంభిస్తూ కక్షపూర్వకంగా కావాలని రాజ్యాంగ విరుద్ధంగా అరెస్ట్‌లు చేస్తు న్నాని, రాష్ట్రంలో విధ్వంస పాలన సాగిస్తున్నారని, జగన్మోహన్‌రె డ్డి కావాలనే ప్రశ్నించే గొంతుని అణచివేసే విధంగా పాలన సాగి స్తున్నారన్నారు. ప్రజల సొమ్ము దోచుకొని అవిసరిపోనట్లు సహజ వనరులను కూడా దోచుకుంటున్నారని త్వరలో ప్రజల ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్‌రెడ్డికి సరైన జవాబు చెబుతారని , టిడిపి అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అధికారం చేతిలో ఉందని అధికార దుర్వినియోగం చేస్తున్నారని అందులో భాగంగా ప్రజలకు చిల్లరచల్లి కోట్ల రూ పాయల అవినీతి సొమ్మును జోబీలో వేసుకుంటున్నారని తెలుగుదేశం ప్రభుత్వంలో అవినీతి జరగలేదు ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ప్రజా ధనాన్ని తిమింగళం లాగా మింగేస్తున్నారని వైసిపి ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వం సహజసిద్ధమైన పనరులను కూడా దోచుకుతింటున్నారని త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం రానున్నదని అధికారం చేపట్టిన తదుపరి వైసిపి నాయకులు అక్రమ చిట్టాలను బట్టబయలు చేసి ప్రజా సేవలకు ఎవరో ప్రజాపెత్తందార్లు ఎవరో తిరుగులేని గెలుపుతో గెలిచిచూపిస్తామని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు.

కుట్ర పూరిత రాజకీయాలు చేస్తున్న జగన్

నెల్లూరు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త-వైద్యం చంద్రబాబుపై జరుగేది కక్ష, కుట్రపూరిత రాజకీయా లనేది జగమెరిగిన సత్యమని, అందుకు ఆధ్యుడు జగనేనని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. మంగళ వారం మూడోరోజు కూడా హౌస్‌అరెస్టులో ఉన్న అజీజ్ విలేఖరులతో మాట్లాడుతూ గత మూడు రో జుల నుంచి ఏపీ మొత్తం ఆందోళనకరంగా ఉందని, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబుని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడమే నన్నారు. ఆయనని రిమాం డ్‌కు తరలిస్తారని ఎవరూ అనుకోలేదని చాలా మంది ధర్నాల గురించి అడుగుతున్నారని, స్వచ్ఛం ధంగా బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చామే తప్ప దౌర్జన్యా లు చేస్తాం దొమ్మీలు చేస్తామని చెప్పలేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని అభియోగం మోపారని సీమెన్స్ లాంట అంతర్జాతీయ కంపెనీని ఏపీకి తెచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగులకు నైపుణ్యం కలిగించాలనే ఉద్దేశ్యంతోనే చంద్రబాబు పనిచేశారన్నారు. ఏ అభి వృద్ధి జరిగినా సీఎం తాను చేశా నని చెప్పుకుంటారన్నారు. హెడ్ ఆఫ్ ది ఆర్గనైజేషన్ చంద్రబాబు చెపితేనే అన్నీ జరిగాయని అంటే రాష్ట్రంలో ఏ అవాంఛనీయ సంఘటనలు జరిగాయని సీఎంని జైల్లో వేస్తారాని ప్రశ్నించారు. ఇదంతా మొనార్కిజం కాదని, రాజ్యాంగంలో సమాంతర వ్యవస్థ పరిపాలన వ్యవస్థని సీఎం చెపితే చేశామని నోట్ ప్యాడ్ మీద ఉన్నంత మాత్రానా సీఎం తప్పు చేసినట్లు కాదన్నారు. సీఎం చెపితే ఐఏ ఎస్ అధికారి చేయరని, ఎవర్నో కొట్టమని, తిట్టమదని సీఎం చెపితే 5కోట్ల మంది ప్రజల ఆస్తిని దుర్వినియోగం చేయమంటే ఐఏఎస్ అది కారులు చేయరన్నారు. చంద్రబాబుపై జరిగేది కుట్రని భవిష్యత్తుకి కుట్ర పూరిత రాజకీయాలు మంచిది కాదని, సమాజంలో మార్పు తేవాలి అనుకునేవారు ఎవరూ రాజకీయాల్లోకి రారని, ఇదే సాంప్రదాయం కొన సాగితే కేవలం రౌడాలు, గూండాలు, దొమ్మీలు చేసేవారు మాత్రమే రాజకీ యాల్లోకి వస్తారన్నారు. తాము న్యాయస్థానాన్ని తప్పు పట్టడం లేదని, గౌరవిస్తామని, మనం ఏ ఇన్‌పుట్స్ ఇస్తే వాటికి అనుగుణంగా న్యాయస్థానం తీర్పు ఇస్తుందని, చంద్రబాబు విషయంలో కూడా ఇదే జరిగిం దన్నారు. కేవలం న్యాయ స్థానాల వల్లే ఇంకా ప్రజాస్వామ్యం బతికిఉందని, హైకోర్టులో బెయిల్ పిటీషన్ వేశామని, ఈ 24గంటలు పైశాచిక ఆనందం పొందేవారు పొందవచ్చని అంతిమ విజయం ధర్మానిదేన్నారు. చంద్రబాబు రాత్రికి రాత్రే విదేశాలకు పారిపోయే వ్యక్తి కాదన్నారు. కేసు 2021 నుంచి నడుస్తోందని సాక్ష్యాలను తారుమారు చేయాల్సిన అవసరం చంద్రబాబుకు లేదన్నారు. ఈ పైశాచిక ప్రభుత్వం గురించి ప్రజలకు తెలియచేసే ప్రక్రి యలో భాగమే బంద్ అని దానికి కూడా చిన్న నాయకుడి దగ్గర నుంచి పెద్ద నాయకుడి వరకు ప్రతి ఒక్కరినీ అరెస్టు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ప్రజలు కూడా దీన్ని ఖండించాలని కోరారు. వారితోపాటు టీడీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, జిల్లా టీడీపీ నాయకుడు మైజుల్లాహుస్సేని, సమీర్ తదితరులు ఉన్నారు.

తెల్లపాడు కోదండరామస్వామి ఆలయ బాధ్యతలు తీసుకున్న కృష్ణప్రసాద్.

కలిగిరి, శవ్టంబర్11, ప్రభాతవార్త; తెల్లపాడులోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ భాద్యతలు దేవాదాయ ధర్మాదాయ శాఖకోవూరు గ్రూప్‌ఆఫ్‌టెంపుల్స్ ఎగ్జుక్యూటివ్ ఇనస్పెక్టర్ కృష్ణప్రసాద్ సోమవారం బాద్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ఆలయానికి వచ్చిన కృష్ణప్రసాద్‌కు ఆలయ పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు.ఇప్పటి వరకూ ఆలయ భాద్యతలు నిర్వహిస్తున్న తెల్లపాడుకు చెందినవెంకట శేషారెడ్డిపై గ్రామస్తులుకొన్ని అబియోగాలు మోపడంతోఅప్పటివరకూ ఆలయ ధర్మకర్తగా ఉన్న శేషారెడ్డి ఆలయ ధర్మకర్తగా ఇచ్చిన నియామక పత్రాన్ని రద్దుచేయడం జరిగిందని ఎగ్జుక్యూటివ్ ఇనస్పెక్టర్ తెలిపారు.

సౌత్ ఇండియా ఐకాన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా వింజమూరు వాసి

వింజమూరు, సెప్టెంబర్11,ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీవివేకానంద జూనియర్ కాలేజీ గణిత అధ్యాపకుడిగా పని చేస్తున్న బి.మనోజ్‌కుమార్ సౌత్ ఇండియా ఐకాన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డుఅందుకున్నారు. గుంటూరులోని ఎన్‌టిఐఎస్‌లో ఎపిపిటిఎ రాష్ట్ర అధ్యక్షులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దక్షిణ భారతదేశానికి ఐకాన్ అవార్డుకు దేశం నలుమూలల నుండి వచ్చిన 3500మందికి పైగా వచ్చిన దరఖాస్తుల్లో 400మంది ప్రవేటు ప్రొఫెసర్లు, అధ్యాపకులు ఎంపిక య్యారు.వారిలో వింజమూరుకు చెందిన మనోజ్‌కుమార్‌అ వార్డును అందుకోవడం సంతోషకరమని కళాశాల కరస్పాండెంట మద్దూరు గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు పేర్కొన్నారు.

నన్ను అడ్డుకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధం

కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త నన్ను అడ్డుకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమైనని కావలి నియో జకవర్గ టిడిపి మహిళా నాయకురాలు, మహాశక్తి మహిళ కొల్లూరి అశ్వని పోలీసులకు హెచ్చరికలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా కావలి పట్టణంలో టిడిపి శ్రేణులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ పరిస్థితులో కొల్లూరి అశ్వని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను మహిళా పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది, ఒకానొక దశలో ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేయబోయి పోలీసులు విరమించుకున్నారు. ఈ సందర్భంగా అశ్వని మాట్లాడారు. నేను నా దారిన పోతుంటే నన్ను పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అత్యాచారాలు, హత్యలు చేసే వారిని వదిలి దారిన వెళ్లే వాళ్లను పోలీసులు అడ్డుకోవడం ఏమి టని నిలదీశారు. నేను వెళ్లే చోట ఏదైనా జరిగితే దానికి పోలీసులే కారణమని హెచ్చరించారు. నన్ను అడ్డు కుంటే ఆత్మహత్య చేసుకొని ప్రాణత్యాగానికైనా సిద్ధంగా వున్నానని దీనికి ఈ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలని హెచ్చరికలు చేశారు.

ఆత్మకూరులో ప్రశాంతంగా బంద్

ఆత్మకూరు,సెప్టెంబర్11,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఎసిబి కోర్టు 14రోజులు రిమాండ్ విధించింది. రాష్ట్ర టిడిపి పార్టీ పిలుపుమేరకు ఆత్మకూరుపట్టణంలో తెలుగుదేశం నాయకులు ప్రశాంత వాతావరణంలో బంద్ నిర్వహించారు. నెల్లూరు-ముంబాయి రహదారిపై పాలిటెక్నిక్ కళాశాల వద్ద సోమవారం ఉదయం తెలుగుదేశం నాయకులు బైఠాయించారు. దీంతో కొద్దిసేపు ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకొని ఆత్మకూరు పోలీసులు టిడిపి నాయకులు చేస్తున్న బైఠాయింపు వద్దకు చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనకు వైసిపి ప్రభుత్వ వ్యతిరేకతకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెబుతారని నినాదాలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు దావా పెంచలరావ్, జిల్లా టిడిపి నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ చంద్రా వెంకటసుబ్బయ్య, ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుమహిళా రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గౌస్‌బాషా, జిల్లా తెలుగుయువత మాజీ నాయకుడు ఎం.వెంకటేశ్వర్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో టిడిపి ఇన్‌చార్జ్

కందుకూరు,సెప్టెంబర్11,ప్రభాతవార్త కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావును సో మవారం వేకువజామున కందుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడికి రిమాండ్ విధించడంతో ఆందోళన చేస్తారని ముందస్తు చర్యలో భాగంగా పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోకి తలుపులు పగలగొట్టి చొచ్చుకువెళ్లి ఇంటూరి బలవంతంగా అదుపులోకి తీసుకుని జీబులో తీసుకుని వెళ్లారు.కావలి 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం రాత్రి వరకు ఉంచారు. తదుపరి 7గంటల ప్రాంతంలో ఆయనను విడుదల చేశారు.

ఆర్థిక రక్షణకై భీమా ఎంతో అవసరం

నెల్లూరు,సెప్టెంబరు11 ప్రభాతవార్త-విద్య వ్యక్తుల ఆర్థిక భద్రత, మెరుగైన భవిష్యత్‌కై భీమా ఎంతో అవసరమైనదని ఎస్‌బిఐ లైఫ్‌ఇన్సురెన్స్ ఎండి మహేష్‌కుమార్ శర్మ పేర్కొన్నారు. సోమవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడారు. ఫైనాన్షియల్ ఇమ్ముునిటీ స్టడీ 3.0 విడుదలలో భాగంగా తమ కంపెనీ ఆధ్వర్యంలో దేశంలోని ప్రజలపై ఓ సర్వే నిర్వహించం జరిగిందన్నారు. తమ ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం వ్యక్తుల స్వప్నాలను సాకారం చేయటమేని తెలిపారు. వినియోగదారులు ప్రధానంగా వైద్య ఖర్చులు నుండి బయట పడేందుకు, భవిష్యత్‌కోసం భీమా తీసుకుంటున్నారన్నారు.ఇప్పుడిప్పుడే భీమాపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. దాదాపు 80శాతం మంది ప్రజలు భీమాను ఆర్థిక భద్రతగా భావిస్తున్నపట్టికి వారి భవిష్ యత్‌కు తగినంత భీమా చేయటం లేదన్నారు. 52శాతం మంది భారతీయులు పొదుపు, పెట్టుబడులు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆర్థిక రక్షణ పొందుతున్నారాన్నారు. 80శాతంకి పైగా ప్రజలు వారి వారి యజమానులు ఇచ్చే ఇన్సురెన్సులపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీరుఅందరు వారి కలలను సాకారం చేసుకునేందుకు ప్రధానంగా తమ సంస్థ ఎస్‌బిఐ లైఫ్‌ఇన్సురెన్స్‌ను ప్రధాన చాయిస్‌ఈ వినియోగించటం సంతోషదాయకమన్నారు. వినియోగదారులను మరింత ఎకు ్కవగా అర్థంచేసుకుని మెరుగైన సదుపాయాలు అందించేందుకే తాము ఫైనాన్షియల్ ఇమ్ముునిటీ స్టడీని నిర్వహించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 41 నగరాల్లో 5000మందికి పైగా కాతా దారులపై ఈ స్టడీ చేయటం జరిగిందన్నారు. డెలాయిట్ ఇండియా భాగస్వామి సౌమ్య ద్విబేదీ మాట్లాడుతు ఈ స్టడీని ఎస్‌బిఐ లైఫ్‌ఇన్సురెన్స్ తో కలిసి చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ నివేదిక విషయాలను వినియోగదారులు అర్థంచేసుకుని పూర్తి స్థాయి భీమాను తీసుకుని వారి భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వలయంలో టీడీపీ నేతలు

నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 11,ప్రభాత వార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును గత రాత్రి రిమాండ్‌కు తరలించిన సంద ర్భంగా సోమవారం రోజు రాష్ట్ర బం ద్‌కు టీడీపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా ఎటువంటి అ సాంఘిక ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ముందుగానే భద్రతలో ఏర్పాటు చేశారు. బంద్ సందర్భంగా జాతీయ రహదారిపై తమ నిరసన వ్యక్తం చేయాలనుకున్న టీడీపీ నాయకులను అరెస్టు చేసి సంబంధిత పోలీసు స్టేషన్‌కు తరలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడంలో పోలీసు యంత్రాంగం గట్టిగానే స్పందించింది. నెల్లూరు రూరల్ శాస నసభ్యుడు శ్రీధర్‌రెడ్డిని, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు మాథింగ కృష్ణ, సాబీర్ ఖాన్‌ను సంబంధిత పోలీసు స్టేషన్‌కు తరలించి ఎటువంటి విధ్వంసకాండ జరగకుండా అడ్డుకున్నారు. నగరంలోని ఆరు పోలీసు స్టేషన్ పరిధిలో టీడీపీ నాయకులు ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేయకుండా జిల్లా పోలీసు యంత్రాంగం తనదైన శైలిలో అడ్డుకట్ట వేయగలిగారు.

బయోమెట్రిక్ అథెంటికేషన్‌కు 13 వరకు గడువు పెంపు

నెల్లూరు టౌన్,సెప్టెంబర్11,ప్రభాతవార్త 2022-2023 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాల మంజూరు కొరకు బయోమెట్రిక్ అథెంటికేషన్ చేసుకునేందుకు ఈ నెల 13వరకు కేంద్ర ప్రభుత్వం గడువు పెంచిందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి డాక్టర్ నిర్మలాదేవి తెలిపారు. నెల్లూరులోని తన కార్యాలయంలో సోమవారం రాత్రి మాట్లాడుతూ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో జిల్లాలోని అన్ని మండలాల పాఠశాల,కళాశాలల యొక్క హెచ్‌ఓఐ,ఐఎన్‌ఓ అధికారుల బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరిగా చేయవలసి ఉంది. జిల్లాలోని అన్ని మండలాల్లోని ఉన్నత పాఠశాలలు,కళాశాలలు హెచ్‌ఓఐ ,ఐఎన్‌ఓ అధికారులు బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయని వారు ఈ నెల 12, 13 ఉద్యోగుల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని కళాశాల యొక్క హెచ్‌ఓఐ మరియు ఐఎన్‌ఓ ఆధార్ కార్డు,ఆధార్ లింక్ మొబైల్ నంబర్, ఎన్‌ఎస్‌ఎస్ యూజర్ ఐడి తీసుకుని ఆధార్ అథెంటికేషన్ చేయించుకోవాల్సిందిగా డాక్టర్ నిర్మలాదేవి కోరారు. అథెండికేషన్ చేయించుకోని కళాశాలలు, కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు పాఠశాలలదే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పూర్తి సమాచారం కోసం 7780676306, 9676506916 మొబైల్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవచ్చునని ఆమె అన్నారు.

స్కిల్ డవలప్‌మెంట్ పేరుతో నిరుద్యోగులను మోసగించారు

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త స్కిల్ డవలప్‌మెంట్ పేరుతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగులను మోసగించారని వందల కోట్ల ప్రజాధనాన్ని సొంత ఖాతాల్లోకి మళ్లించుకుని అవినీతికి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు పాలకీర్తి రవి విమర్శించారు. వందల కోట్ల కుంభకోణానికి సంబంధించి దర్యాప్తు సంస్థలన్నీ పూర్తి స్థాయిలో చంద్రబాబు పాత్రను నిర్ధారించిన తర్వాతే అరెస్టు చేశారన్నారు. 40 ఏళ్ల చట్టానికి దొరక్కుండా తప్పించుకున్న చంద్రబాబునాయుడుకి సరైన గుణపాఠాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేర్పారన్నారు. తప్పు ఎవరు చేసినా శిక్ష పడాల్సిందేనని తెలిపారు. స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్‌లో అమాయకులైన వేలాది మంది నిరుద్యోగులను చంద్రబాబునాయుడు మోసం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమన్నారు.

ఎంపీ ఆదాల నాయకత్వానికి బుజబుజ నెల్లూరు స్థానికుల మద్దతు



నెల్లూరు సిటీ, సెప్టెంబరు 11,ప్రభాతవార్త ఎంపీ రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో రూరల్ నియోజకవర్గం 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులోని నాగమ్మ కాలనీకి చెందిన గందల్లా వెంకట శేషయ్య ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరారు. మినీ బైపాస్ రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో 100మంది టీడీపీ మద్దతుదారులు వైసీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గడచిన మూడు రోజులుగా 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు ప్రాంతానికి సంబంధించిన టీడీపీ మద్దతుదారులు భారీగా వైఎస్సార్‌సీపీలో చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, స్వర్ణ వెంకయ్య, యేసునాయుడు, పాలకీర్తి రవికుమార్, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబినా తదితరులు పాల్గొన్నారు.

22వ డివిజన్‌లో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 11,ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 22,23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లను కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఎంపీ, రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 22వ డివిజన్ జనశక్తి నగర్, 22,23వ డివిజన్‌లోని నేహా నగర్, పాత వేదాయపాలెం, రాజు కాంప్లెక్స్, పడారుపల్లి ప్రాంతాలలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎంపీ ఆదాల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 22వ డివిజన్లో రూ.50లక్షలు, 23వ డివిజన్లో రూ.20లక్షల రూపాయలు నుడా నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కార్పొరేషన్, సచివాలయాలకు సంబంధించిన 542 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. 22వ డివిజన్‌కు మరో కోటి రూపాయలు పైగా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలనను అందిస్తున్నారన్నారు. తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి నేడు లేదన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 22,23వ డివిజన్ల కార్పొరేటర్లు మూలే విజయ భాస్కర్‌రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులరెడ్డి, మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు తాళ్లూరు అవినాష్, డాక్టర్ షేక్ సత్తార్, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, జేసీఎస్ నాయకులు మొయిల్ల